



గంట రెండు సార్లు మ్రోగింది. చివరంటా కాలిన సి ... యటకు విసిరి హారన్ ... మూడు సార్లు వాయించి వాచీ వంక చూసుకున్నాను. ఎనిమిదీ నలభయి ఐ...

ఇంజను స్టార్ట్‌చేసి వెనక్కి తిరిగి చూసేను. ప్రయాణీకులు ఇరవయికి పయిన ఉండరు. పెదకూరపాడుకు అది చివరి బస్సు. ఊరు దాటుతున్నప్పుడు నాకు బస్సు హెడ్ లయిట్ల మీద నాకు అనుమానం కలిగింది. ఆ పూట డిపోలో నాకు ఇచ్చిన బండి మంచిది కాదు. దారి మంచిది కాదు. వెనక టయిర్లలో గాలి నిండుగా లేదు. అన్నిటికీ మించి ఆ రూటుకు నేను కొత్త. కండక్టరు ఆంజనేయులు కొత్త.

పెదకూరపాడు దాటి బస్సు నాలుగయిదు మయిళ్లు నడిచిందో లేదో గుడ్డిగా వెలుగుతూన్న హెడ్ లయిట్లు కుదుపులకు కనక్షన్ తెగిపోయినట్లు ఆరిపోయేయి. అవి కృష్ణపక్షమి రోజులు. చీకటి చిక్కగా ఉంది. నాకు రాత్రుళ్లు కళ్లు సరిగా కనిపించవు. పరిచయమున్న దారి అయితే కళ్లు మూసుకుని బస్సును నడపవచ్చు. ఆ రూటులో రావటం నా కది ప్రథమం. హెడ్ లయిట్ల స్విచ్‌తో తంటాలు పడుతూ కష్టం మీద గుడ్డిగా బస్సును ఓ ఫర్లాంగు నడిపి ఆ పయిన నడపటం తెలిక అనిపించక రోడ్డు మీద నిలిపివేసేను.

"ఏటయింది గురో ? " అడిగేడు ఆంజనేయులు.

"హెడ్ లయిట్లు వెలగటం లేదురా అబ్బాయ్" అన్నాను.

ఆంజనేయులు తన సీటులోంచి లేచి ముందుకు వచ్చి, "బేటరీ వీక్‌గా ఉందా ?" అడిగేడు.

"బేటరీకేం నిక్షేపంగా ఉంది. ఎటొచ్చీ కనక్షను సరిగా లేనట్టుంది."

"ఏటి చేయడం ? "

నవ్వి "భజనరా బాబూ భజన. నాకా దారి కొత్త. బండిని ఇక్కడాపకపోతే డిపో చేరదు" అని జేబులోంచి సిగిరెట్ తీసి వెలిగించాను. సిగిరెట్ ఖరీదు ఎక్కువయ్యే సరికి పొగ రుచిగా ఉండటం లేదు. గుండె నిండా పొగ పీల్చి వదిలి, అద్దం లోంచి బయటకు చూస్తూ "ఆ లయిట్లు కనిపిస్తున్నాయే. అదేవూరు ?" అడిగేను.

"నాకూ తెలవదు గురూ."

"నా ఖర్మకొద్దీ దొరికేవు కదరా బ్రదర్" అని వెనక్కితిరిగి ఆడవాళ్లకయి నిర్దేశింపబడిన సీటులో ఠీవిగా కూర్చున్న ఒక కళ్లజోడాయనను నుద్దేశించి, "మీదేఊరు సార్?" అని అడిగేను.

"అమరావతి మా స్వగ్రామం" అన్నాడు

"మీకు ఈ రూటు బాగా తెలిసే ఉండాలి" అన్నాను.

తెలుసన్నట్లు అతను తలూపుతోంటే కళ్లజోడు జారి ముక్కు చివరికంటూ వచ్చింది.

"కొద్దిగా ఇలా వస్తారూ ? " అన్నాను

అతను కళ్లజోడు సవరించుకుని ఇబ్బందిగా లేచివచ్చి ఆంజనేయులు ప్రక్కన నిలబడి ఏమిటన్నట్లు చూసేడు.

''అదో ఆ కనిపిస్తుంది ఏ ఊరు ?'' అడిగేను.

చెప్పేడు.

''అక్కడికి సత్తెనపల్లి ఎంత దూరం ఉంటుంది ?

చెప్పేడు.

నేను చటుక్కున ఆంజనేయుల వంక చూసి, ''అబ్బాయ్! నువ్వొపని ఎందుకు చేయకూడదూ ?'' అన్నాను.

''ఏమిటి ?''

''సత్తెనపల్లి వెళ్లి రాకూడదూ ?''

...నా ?''

...నువ్వే''

''వెళ్లి ?''

''సత్తెనపల్లి డిపోనుండి ఏ మెకానిక్కు ...యినా కొట్టుకువస్తేనే మనకు మోక్షం. ...మా రాత్రంతా నీకూ, నాకూ ఈ ప్రయాణీకులకు ఈ ... ...ప్పదు''

''గురో —

...న ...లన కాదు. ...

... ...ఆ...

నాకు దా... ...కుని సత్తెనపల్లి చేరుకుందామంటే ఇది ట్రంకురోడ్డా ఏమిటి ?'' అన్నాడు.

అతని మాటలకు నాకు ఒళ్లు మండుకొచ్చింది. అదేం పాపమోగాని నాకు దొరికే కండక్టర్లెవరూ నా మాట వినిపించుకోరు.

''ఇప్పుడేమిటీ చేయడం ?'' అడిగేను.

''నేను బస్సు చూస్తుంటాను గాని, నువ్వు సత్తెనపల్లి ఎందుకు వెళ్లిరాకూడదు? రూల్సు ప్రకారం...''అని అంటుంటే అతని మాటలకు అడ్డువచ్చి, ''నువ్వు నాకు రూల్సు చెప్పక. వెళ్ళకపోతే మానెయ్‌గాని పోయి నీ సీటులో కూర్చో''అని విసురుగా సీటు మీంచి లేచి క్రిందకు దిగేను. రోడ్డుమీదగాలి చల్లగా ఉంది. పయికి చూసేను.చుక్కలు కనబడటంలేదు. వర్షం రావొచ్చేమో. ఆకాశం ఉండుండి మెరుస్తోంది. వర్షం వస్తే బస్సు ఇక్కడే దిగబడిపోతే పరిస్థితి అధ్వాన్నంగా ఉంటుంది. ఆరు నూరయినా నూరు ఆరయినా నేనీరాత్రి ఇంటికి చేరుకోవాలి. చిన్న పిల్లలకి దద్దరికే ఒంట్లో బాగుండలేదు. పిల్లల్ని హాస్పిటలుకు తీసుకు వెళ్లమని సరస్వతికి చెప్పేను. తీసుకు వెళ్లిందో, లేదో? సిగరెట్ రోడ్డు ప్రక్కకు విసిరి బస్ ముందుకు వచ్చేను. చెరొక ఇద్దరు ప్రయాణీకులు హెడ్‌లయిట్లను పంచుకుని పరీక్షగా చూస్తున్న వాళ్లల్లా నేను ముందుకు రాగానే లయిట్లమీంచి చేతులు తీసేసేరు.

''బస్సు ఎప్పుడు కదులుతుందండీ ?'' అడిగేడొకతను.

''హెడ్‌లయిట్లు వెలగకపోతే ఎట్లాగయ్యా నడపటం ?''అన్నాను.

''ఎందుకు వెలగటం లేదో మీరు విప్పదీసి చూడవచ్చు కదా !''

''చూడటానికి రూల్సు ప్రకారం మాకు అధికారం లేదు. మీరన్నట్లు విప్పదీసి చూడొచ్చు. ఏదయినా పార్టు పోయిందంటే నా నెత్తిన రుద్దుతారు'' అన్నాను.

అనిబస్సు ఎక్కి నా సీటులో కూర్చున్నాను. ఈ దర్బీసు రూటులో చెత్తబండిని ఇచ్చినందుకు డిపోవాళ్లమీద కోపం వస్తోంది. ఒహాటే పనిగా కూర్చోవటం వలన నడుం నొప్పిగా ఉంది. సిగిరెట్లు ఎక్కువ తాగటంవలన నోరు ... ఉంది. సీటుకు చేరగిలబడి కూర్చుం... ...గు ఆసామీ నాదగ్గరకువచ్చి. ... ...ది...''అన్నాడు.

...

...గా తెలుసు. ...ను మీ ప్రక్కన నిల... ...ఉంటాను. మీరు (డ... ...డండి చిన్నగానే వెడదాం. ఏమంటారు ?'' ...న్నాడు.

అతని సలహా నాకు నచ్చింది.

''మీ పేరేమిటి ?'' అడిగేను.

''అచ్యుతరామయ్య'' అన్నాడు.

''అట్లానే కానిద్దాం'' అని వెనక్కి తిరిగి ''ఆంజనేయులూ క్రిందున్న వాళ్లను బస్సు ఎక్కమను.'' అని అరిచి ఇంజను స్టార్ట్ చేసేను.

అందరూ ఎక్కేక ఆంజనేయులు తలుపు వేసి ''రయిటో'' అని అరిచేడు.

బస్సు కదిలింది. హెడ్‌లయిట్లు వెలుగుతాయేమోనని మరోసారి ప్రయత్నించి చూసేను గాని వెలగక పోయేసరికి స్విచ్‌లను ఆన్‌లోనే ఉంచి అచ్యుతరామయ్య వంక చూసేను. అతని అభయ హస్తం నాకు ధయిర్యంగా నిలిచింది.

పావుగంట పాటు బస్సును చిన్నగా నడిపేసరికి నా మీద నాకు నమ్మకం గట్టి పడింది. ఉండుండి మెరిసే మెరుపుల్లో కనిపిస్తున్న దారిని పట్టుకుని సీదా పోనీయటం, బయల్దేర బోయే ముందు నేను భయపడి నంత ఇబ్బందిగా లేదు. కూడలి వచ్చినప్పుడు,, దారి చీలుతున్నప్పుడు అచ్యుతరామయ్య మార్గదర్శకత్వం ఉండనే ఉంది.

ఏకబిగిన గంటన్నర ప్రయాణం చేసేక నాకు అచ్యుతరామయ్య మార్గ దర్శకత్వం మీద సమ్మకం పుటుక్కున సడలింది. నా అంచనా ప్రకారం సత్తెనపల్లి ఎప్పుడో ఎదురయి ఉండాలి. రాలేదు. అతగాడు మమ్మల్ని ఎక్కడికి నడిపిస్తున్నాడో అర్థం కాలేదు. ఆ మాటే డయిరెక్టుగా అంటే అతగాడి మనస్సు చివుక్కుమంటుందని, ''సత్తెనపల్లికి మరో గంట ప్రయాణ మంటుందా ?'' అని అడిగేను.

''గంటా, భలేవారే – మరో పదినిమిషాల ప్రయాణ మండీ అదో ఆ కనిపిస్తుందే అదే సత్తెనపల్లి – నేను మీకు చెప్పలేదు గాని మనం షార్ట్‌కట్‌లో వచ్చేం ...'' అంటూ హిస్టీరియా ఫిట్ వచ్చిన వాడికి మల్లె ''హోల్డాన్'' అని నా చెవులు చిల్లులు

## టైపిస్టుల మనస్తత్వం

ఒక వ్యక్తి చేతి వ్రాతను చూసి అతని గుణగణాలను నిర్ణయించడాన్ని గ్రాఫాలజీ అంటారు. సాంకేతిక విప్లవం మూలంగా టైప్‌రైటర్ల యుగం ఆరంభం కావడంతో యీ గ్రాఫాలజీ దెబ్బతిందట. ఇప్పుడు దీని స్థానే పశ్చిమ దేశాల్లో టైప్ స్క్రిప్ట్ నిపుణులు బయలుదేరారట. టైప్‌రైటర్ అక్షరాల మీద వేలితో కొట్టేన దెబ్బ, బలంగా, వేగంగా, నెమ్మదిగా, లేక అస్తవ్యస్తంగా వుంటే అవి బలానికి, ఉదాసీనతకి,నిస్పృహకి, దయకి, గర్వానికి, వంచనకి చిహ్నమట. పంక్చుయేషన్‌లో ( వాక్యం విరామ చిహ్నలు ) తప్పులు కొడితే బాధ్యతా రాహిత్యానికి, లోభిత్వానికి చిహ్నమట. ఒక అక్షరానికి బదులు మరొక అక్షరం కొడితే అహంకారానికి, కపట మనస్తత్వానికి నిదర్శనమట. ఉత్తరం మీద సంతకం పెట్టకపోతే పిరికితనానికి నిదర్శనమట.

# హెూల్డాన్

పడేలా, బస్సు దద్దరిల్లిపోయేలా అరిచాడు.

అతని అరుపుకు నా మెదడు బిగుసుకుపోయింది. ఆలోచించకుండా, ఏం జరిగిందో తెలుసుకోకుండా సడన్ బ్రేక్ వేసేను. ఆ ఊపుకు ఏ సిమెంటు రోడ్డో అయితే బస్సు పడిపోయేదే. రాళ్ల రోడ్డు కావటం వలన నిలదొక్కుకుంది. నా కాళ్లు, చేతులు చిన్నగా వణకటం మొదలెట్టేయి. నా గుండె వేగంగా కొట్టుకుంటోంది. నా గొంతులో తడారిపోయి ఏ మాటా వెంటనే బయటకు రాలేదు. నుదుటికి పట్టిన చెమట అరచేత్తో తుడుచుకుని అతనివయిపు చూసేను. అతను చలిజ్వరం వచ్చిన వాడికి మల్లే విపరీతంగా ఒణుకుతున్నాడు.

"ఏమయింది ?" అడిగేను చిన్నగా.

"బస్సు కిందఎవరో పడ్డారు..."అన్నాడు

నాగుండెలో రాయిపడింది. నేనుకూర్చున్న సీటుమీద బస్సు విడివడి నేను క్రిందకు జారిపోతున్నట్లనిపించ సాగింది.

అతనే తిరిగి అన్నాడు. "మీరు నావయిపు తిరిగి మాట్లాడుతున్నారు కదా...తెల్లటి గుడ్డలు వేసుకున్నతను... భగవంతుడా, అతను చచ్చిపోయి ఉంటాడు... అందుకనే హోల్డాన్ అని అరిచేను..." అన్నాడు.

అతని ఒణుకు చూసిన తరవాత నాకూ దడ ఎక్కువయింది. ఈ ఏక్సిడెం ... ధా... (డయివింగ్ లయిసెన్సు అయిదారు నెలలపాటు రద్దు అవకమానదు. హెడ్‌లయిట్లు లేకుండా బస్సు నడపటం చిన్న అపరాధం కాదు గనుక ఈ ఆర్. టి. సి. లో కాదు, నాకు ఏ మంచి కంపెనీలోనూ ఉద్యోగం దొరకదు. నా జీవితం మళ్లీ మొదటికి వస్తుంది. హెడ్‌లయిట్లు పని చేయనప్పుడు బస్సు నడపకుండా ఉండవలసింది. జనం వచ్చినన్ను పట్టుకుని కొట్టక ముందు పోలీసు స్టేషనుకు వెళ్ళటం మంచి దనిపించి వణుకుతున్న చేతితో నా కుడివయిపునున్న తలుపు హేండిల్‌ను పట్టుకున్నాను.

"ఏటయిందిగురో"అడిగేడు ఆంజనేయులు

"ఆంజనేయులూ, ఒక్క నిమిషం ఇలా వస్తావూ"అన్నాను.

"వస్తున్నా" అని మాట వెనకే వచ్చి. "ఏమిటి గురో ?"అన్నాడు.

"బస్సు క్రింద ఎవరో పడ్డారట. వెళ్లి చూడు"అన్నాను చిన్నగా. నా కంఠస్వరం నాకే కొత్తగా ధ్వనించింది.

ఆంజనేయులు రెండుక్షణాలపాటు ఒణుకుతు... నా పెదవులవంక చూసి ఏదో అ... తూంటే. "ముందు చూసి ... పంతులూ"అన్నాను విసుగ...

... మారు మా... ...న్న కుని క్రి...కు దిగేడు ... మోచేతులుంచి ... కళ్ళు మూసుకు... ... ఆంజనేయులు ఏం చెబుతాడో నేనూహించగలను. బస్సు క్రింద చావు ఎంత ఘోరంగా ఉంటుందో నాకు తెలుసు. పడిన మనిషి శరీరం నుజ్జు నుజ్జు అయిఉంటుంది. ఆంజనేయులి మాట విని పించటం తరువాయి నేను ఉండకూడదు. కళ్లు తెరిచి తలుపు తీసి పట్టుకున్నాను.

"గురో" అన్నాడు ఆంజనేయులు

" ... ... ... "

"బస్సుక్రింద ఎవరూ పడలేదు గురో" అన్నాడు మళ్లీ.

నీళ్లలో మునిగిపోతున్న నన్ను ఎవరో పయికి లాగినట్లనిపించింది. అయినా ఆంజనేయులి మాట వెంటనే నమ్మబుద్ధి కాలేదు.

"వెనక్కి వెళ్లి చూడు" అన్నా...

"అదీ అయ్యింది. ఎవడూ నా... మనిషి పడ్డాడని ఎవరు నీతో అంది ?... అని వెంటనే సంతోషంగా. "గురో సడన్‌బ్రే... మహిమకేమో హెడ్‌లయిట్లు వెలుగుతున్నాయి ... " అరిచేడు ఆంజనేయులు

అతని మాటలకు ఒళ్లు పులకరి... నట్లయి ... ...యటకు చూసేను. ... కనిపి... ...ది.

...శ్వర్యం ... కలి...

... ...బస్సు... ... ...వాత వక్కా ప్రిప్పులో అచ్యుత రామయ్య బస్సు ఎక్కలేదు.

# క. హృదయాలు మా. గా.

(13వ పేజీ తరువాయి)

కన్నాను. నా దగ్గర కాకపోతే ఇంకెవరిదగ్గర చెప్పుకుంటావ్ నీ బాధ ? " అంది.

ఆప్యాయతతో ఆమె మెడచుట్టూ చేతులు వేసి లతలా ఆమెను అల్లుకుపోతూ డు "అమ్మా!" అని మరింత సిగ్గుపడిపోయిన శారదా మిల్స్ ప్రొప్రయిటర్ శేఖర్. నుదుటి మీద పడ్డ ఉంగరాలజుట్టు సవరిస్తూ "చెప్పు బాబూ" అందా మాతృమూర్తి. (ఇదేవిధంగా ఎంత రాసుకుపోయినా నవలా రూపానికిభంగం కలగదు.)

చివరికెలా ఐతేయేం అతను తన మనసు లోని మాట వెల్లడించాడు.

"ఈ విషయానికేనా బాబూ ఇంత కంగారు పడ్డావ్?" అంది శారదమ్మ అతని నుదుటి మీద ముద్దు పెట్టుకొని. శేఖర్ చటుక్కున ఆమె పాదాలమీద వాలి "నీలాంటి తల్లిని పొందగల్గిన(?)నేను నిజంగా అదృష్ట వంతుణ్ణమ్మా !"అన్నాడు గాద్గదికంగా.

"నువ్వీ విషయం గురించి ఏమీ కంగారు పడకు. నువ్వు కోరుకున్న అమ్మాయితో నీ వివాహం జరిపించే బాధ్యత నాది" అని శారదమ్మగారు అంటుండగానే—

"అసంభవం !"అన్న రంగనాథంగారి గంభీర కంఠం గుమ్మం దగ్గర్నుంచి వినబడింది. ఇద్దరూ చటుక్కున అటు తిరిగారు.

"శేఖర్ ! నీ మాటలన్నీ విన్నాను. నువ్వు ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోడం అసంభవం! అలాంటి పిచ్చి ఆలోచన్లు ఏమీ పెట్టుకోకు! లండన్లో చదువుకుంటున్న శేషుమావయ్య కూతురు లతతో నీ వివాహం జరపటానికి నిశ్చయించుకున్నాను. ఇంక యీ నిర్ణయంలో ఏ మార్పు వుండదు!"అనేసి వెళ్లిపోయారు.

* * *

కిటికీ ఊచల్ని పట్టుకుని శూన్యంలోకి చూస్తూ నిలబడే శేఖర్ని చూస్తుంటే గుండె తరుక్కుపోయేది శారదమ్మగారికి. అతనిగెడ్డం బాగా మాసిపోయింది. కళ్లలో జీవం లేదు. అన్నపానాదులు కూడా...(అనుకుంటూ అతని దీనావస్థని మరో రెండు పేజీలైనా వర్ణించేసుకోందే నవలా స్వరూపం రాదు.)

నిద్రాహారాలు మానేసి రోజు రోజుకి కృశించిపోతున్న కూతురు బాధ చూడలేక ఒక నిర్ణయానికొచ్చి పరంధామయ్య రంగనాథం గారింటికి వెళ్లాడు. తన కూతుర్ని శేఖర్‌కిచ్చి పెళ్లి చెయ్యమని కాళ్లావేళ్లా పడి బతిమాలాడు. రంగనాథంగారు ఒప్పుకోలేదు. విసిగిపోయిన పరంధామయ్య లేచి కండువా భుజాన వేసుకుంటూ "రంగనాథంగారూ